కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఆసన్నమైంది

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 8 : తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్పు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికేనని మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ ఆరోపించారు. కాల్వ శ్రీరాంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం మాట్లాడారు. ఉద్యమానికి మొదలు ఎందరో మేధావులు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణతల్లి విగ్రహ రూపురేఖలు మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ సంస్కృతిసంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనమని, తల్లి విగ్రహ చేతిలో ఉన్న బతుకమ్మను తీసివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం మొదలైందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై యావత్ తెలంగాణ ప్రజలు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నూతన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణను విరమించుకోవాలన్నారు. పాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పుప్పాల నాగార్జునరావు, బండ రవీందర్ రెడ్డి, బుర్ర సదానందం, జెట్టి దేవేందర్, నిదానపురం దేవయ్య, ఆకుల స్వామి వివేక్, జంగ శ్రీనివాస్‌రెడ్డి, కామిడి వెంకట్‌రెడ్డి, సదానందం, నాగరాజు ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి చేయూత

అబ్బాపూర్‌లో నగదు అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి, డిసెంబర్ 8 : పేద కుటుంబాలకు చెందిన ఆడ బిడ్డల పెండ్లి ఖర్చులు తన వంతుగా తీర్చుకోడానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ముందుకు వచ్చారు. ఈ క్రమంలో ఆదివారం 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున జూలపల్లికి చెందిన తమ్మడవేని రజిత, బొమ్మనవేని శ్రీలేఖకు వేర్వేరుగా రూ. 10 వేల చొప్పున నగదు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, దండె వెంకటేశం, పొలవేని సతీశ్, అంకూస్, సిలివేరు మహేశ్, చొప్పరి మహేశ్, బత్తిని వినయ్, తాజొద్దీన్, మేర శ్రీనివాస్, ఆవుల ఐలయ్య పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ వాచ్‌మెన్ అసోసియేషన్ ఎన్నిక

సుల్తానాబాద్, డిసెంబర్ 8 : పెద్దపలి డివిజన్ ఎన్‌పీడీసీఎల్ వాచ్‌మెన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అదివారం సుల్తానాబాద్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన పూసాల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఈర్ల సదయ్య, గౌరవ అధ్యక్షుడిగా దూడపాక ఓదెలు, కొశాధికారిగా వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఉన్నతమైన బాధ్యతను అప్పగించిన తోటి సహచరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎం. వేణు, గుడుగుల కొమురయ, సది, క్రాంతి, ప్రభాకర్, ఓదెలు, సదయ్య, మైలారం తిరుపతి, ఓడ్డె రాజయ్య, కనగర్తి శ్రీనివాస్, సాయి, శంకరయ్య, పరుశరాములు, మణికంఠ, స్రవంతి తదితరులున్నారు.

ట్రాక్టర్ డైవర్ ఆత్మహత్యాయత్నం

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 8 : గోదావరిఖని సంజయ్‌గాంధీనగర్ ఒరియా కాలనీకి చెందిన తిరుపతి ట్రాక్టర్‌డైవర్ ఆదివారం రైల్వే కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీ సమీపంలోని రైల్వేట్రాక్ మీద రైల్వేకు చెందిన కరెంట్ స్తంభం ఎక్కి కరెంట్ సరఫరావైర్‌ను ముట్టుకున్నాడు. లూప్‌లైన్ వైర్‌ను ముట్టుకోవడంతో పవర్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రాణపాయం నుంచి బయపడ్డాడు. కాగా, స్థానికులు గమనించి దుప్పట్లు చేతపట్టుకొని కిందకు దుకాలని కోరడంతో తిరుపతి కిందకు దూకాడు. అప్పటికే 50 శాతం శరీరం కాలిపోవడంతో అస్వస్థతకు గురైన తిరుపతిని 108లో స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్సకోసం వైద్యులు కరీంనగర్‌కు తరలించారు. కాగా, తిరుపతి ఆత్మహత్యాయత్నంకు గల కారాణాలు తెలియరాలేదు.

అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 8 : పెద్దపల్లి పట్టణాభివృద్ధే ప్రథమ ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 26, 27, 28 వార్డుల్లో రూ. కోటి 31 లక్షల 97 వేల పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో పెద్దపల్లి పట్టణాభివృద్ధికే ప్రథమ కర్తవ్యంగా పని చేయనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు వెయ్యి కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, సుభాశ్‌రావు, ఉనుకొండ సూజాత-సునిల్, నాయకులు సయ్యద్ మస్రత్, గొపగాని సారయ్య, నాయకులు, కర్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూలపల్లిలో సంబురాలు

జూలపల్లిలో స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

జూలపల్లి, డిసెంబర్ 8 : జూలపల్లి గ్రామానికి చెందిన కోడూరి చంద్రశేఖర్ 'తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్' రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఆదివారం బీసీ యువ జన సంఘాల మండల శాఖ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. పటాకలు కాల్చి పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ మండలాధ్యక్షుడు కోరెపు సంపత్, నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, మేర్గు రమేశ్, మల్లెత్తుల సంతోశ్, సత్యనారాయణసింగ్, నెరువట్ల మహేందర్, ముమ్మాడి రవి, తోట కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్, వేణు, అజేయ్, కొమురయ్య, ప్రవాంత్, నాగయ్య, హరీశ్, లచ్చయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



ముత్తారం : బీమా చెక్కు అందజేస్తున్న పుట్ట మధూకర్

ముత్తారం, డిసెంబర్ 8 : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. మండలంలోని మైదంబండకు చెందిన మచ్చ అజయ్ ఇటీవల మంచిర్యాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, అజయ్ బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో బీఆర్ఎస్ నుంచి రూ. 2 లక్షల బీమా మంజూరైంది. మంజూరైన చెక్కును పుట్ట మధూకర్ అజయ్ తండ్రి లక్ష్మణ్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలతో పాటు వారి కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న అజయ్ మృతిచెందగా వారి కుటుంబానికి మంజూరైన బీమా సొమ్మును పార్టీ తరపున అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అత్తే చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచ్ ఎర్రం శారద సదానందం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సమ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు బీ రాజు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, డిసెంబర్ 8 : మండలంలోని మైదంబండకు చెందిన బియ్యాని పోచమల్లు, హరిపురం గ్రామంలో ఉప్పు శివయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూల మాల వేసి, నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచ్ శారద సదానందం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సమ్మయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బియ్యని రాజు, నాయకులు ఉన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న మెడికవర్ వైద్యులు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

కోల్‌సిటీ, డిసెంబర్ 8 : కరీంనగర్‌లోని మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో గోదావరిఖని విఠల్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ ప్రాంతంకు చెందిన సింగరేణి కార్మికులు, రిటైర్డు కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దవాఖాన వైద్యులు దీక్షిత్ ఉచితంగా గుండె పరీక్షలు చేసి, సలహాలు, సూచనలు చేశారు. మెడికవర్ సెంటర్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే లక్ష్యంతోనే వారం వారం గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి, పోషం, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హరీశ్, యూనస్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌కు ఆర్థిక సాయం

గోదావరిఖని, డిసెంబర్ 8 : ఆర్టీసీ బస్టాండ్‌కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ రాజనర్సు పక్షవాతంతో ఐదు నెలలుగా బాధిత కుటుంబ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఆన్‌పాసీవ్ సభ్యులు రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా బాధిత డ్రైవర్‌కు నగదు సాయంను అందజేశారు. వేముల మహేందర్, రాదండి బాలయ్య, కాసెట్టి ప్రభాకర్, శ్రావణ్ కుమార్, గంటి శంకరయ్య, విగ్నేశ్, యూట్యూబ్ ప్రశాంత్, రాజు, గౌతమ్, చంద్రమౌళి, ప్రభుదాస్ ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ జాతీయ పోటీలకు శ్రీహితరాజ్

శ్రీహితరాజ్

జ్యోతినగర్, డిసెంబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే సెలక్షన్స్ టోర్నమెంట్‌లో ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని రామగుండం కేంద్రీయ విద్యాలయ విద్యార్థినీ తగరపు శ్రీహితరాజ్ ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అండర్-17 బాలికల విభాగంలో న్యూఢిల్లీలో ఈ నెల 9 నుంచి జరుగు ఎస్‌జీఎఫ్ఐ జాతీయ కరాటే పోటీలకు ఢిల్లీకి బయలుదేరిన శ్రీహితరాజ్ జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించడమే తన ప్రధాన లక్ష్యం గా పేర్కొంది. ప్రతిభపై పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డీ మాధవి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కే శ్రీనివాస్ ఆదివారం అభినందించారు.

45వ డివిజన్‌లో స్వచ్ఛతా కార్యక్రమం

కోల్‌సిటీ, డిసెంబర్ 8: రామగుండం నగర పాలక సంస్థ 45వ డివిజన్‌లో ఆదివారం కార్పొరేటర్ కొమ్ము వేణు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ చేపట్టారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొద్ది రోజులుగా పిచ్చి మొక్కలు పెరగడాన్ని గమనించిన కార్పొరేటర్ నగర పాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పారిశుధ్య సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. శుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతని గుర్తుజేశారు.

నివాళులర్పిస్తున్న రిటైర్డు ఫారెస్టు ఆఫీసర్, అంబేద్కర్ సంఘం నాయకులు

ఖనిలో పూలె అంబేద్కర్ జ్ఞానమాల

కోల్‌సిటీ, డిసెంబర్ 8: ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఆదివారం మహాత్మా జ్యోతిరావు పూలె అంబేద్కర్ జ్ఞానమాల నిర్వహించారు. ఈ మేరకు రిటైర్డ్ అటవీ శాఖ రేంజ్ అధికారి బీ రాజయ్య ముఖ్యతిథిగా హాజరై పూలె విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధుల దిశా నిర్దేశంలో బీఆర్ అంబేద్కర్ గురువైన జ్యోతిరావు పూలె బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట ప్రతి వారం పూలె అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. అణగారిన వర్గాలు సామాజికంగా చైతన్యవంతులు కావడానికి దోహదపడుతుందన్నారు. బూడిద మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, సతీశ్, మంతెన లింగయ్య, కిష్టయ్య, శనిగరపు రామస్వామి, ఆకునూరి బాల అంకుస్, శశిభూషణ్, శనిగరపు చంద్రశేఖర్, రవికుమార్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

అనాథ పిల్లల ఆశ్రమానికి చేయూత

మానిటర్‌ను అందజేస్తున్న రాంరెడ్డి దంపతులు

కోల్‌సిటీ, డిసెంబర్ 8: సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో పని చేస్తున్న కంది రాంరెడ్డి-మంజుల దంపతులు అనాథ పిల్లల ఆశ్రమానికి చేయూత అందించారు. ఆస్ట్రేలియా దేశంలో ఉద్యోగ రిత్యా స్థిరపడిన తమ కుమారుడు-కోడలు విజ్ఞాన్‌రెడ్డి-ప్రజ్ఞల పెళ్లి రోజు పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో వేడుకగా జరుపుకున్నారు. అనాథ పిల్లల మధ్య కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఆశ్రమ పిల్లల అవసరాలు అడిగి తెలుసుకొని వెంటనే రూ. 10 వేల విలువ గల మానిటర్‌ను వితరణ చేశారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు అన్నదానం చేశారు. రాంరెడ్డి దంపతులు మాట్లాడుతూ తమ పిల్లల పెళ్లి రోజున విధి వంచితులైన అనాథ పిల్లలకు ఒకరోజు కడుపు నిండా అన్నం పెట్టడం సంతృప్తి ఇచ్చిందన్నారు. ముమ్ముందు ఈ ఆశ్రమానికి తమవంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పద్మలత, రసజ్ఞతో పాటు ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య, భూలక్ష్మి పాల్గొన్నారు.

డిస్పెన్సరీని సందర్శించిన జీఎం

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 8: సింగరేణి ఆర్జీ-2 ఏరియా సెక్టార్-3 డిస్పెన్సరీని జీఎం వెంకటయ్య సందర్శించారు. డిస్పెన్సరీకి వస్తున్న రోగుల వివరాలు, మందులు, అక్కడ ఉన్న సదుపాయాలు తదితర వివరాలు అడిగి తెలుసుకొని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు వైద్యపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించి, మొదటిసారిగా డిస్పెన్సరీకి వచ్చిన సందర్భంగా వైద్య సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఎస్‌వోటూ జీఎం రాముడు, ఇంజినీర్ నర్సింహరావు, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, డీజీఎం సివిల్ ధనుంజయ, డా.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పనుల్లో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే

కోల్‌సిటీ, డిసెంబర్ 8: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 38వ డివిజన్‌లో టీయూఎఫ్ ఐడీసీ ద్వారా రూ. 3.76 కోట్ల నిధులతో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రధాన నాలా పనులను ప్రారంభమయ్యాయి. కాగా, ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. రామగుండంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ హయాంలోనే ప్రజాభివృద్ధి

జ్యోతినగర్, డిసెంబర్ 7 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ప్రజా అవసరాలపై రామగుండంలో ఎంతో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం ఎన్టీపీసీలో జరిగిన డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవని మాట్లాడడం శోభనీయమన్నారు. కేసీఆర్ హయాంలో నిర్మాణం జరిగిన డబుల్ బెడ్రూం ఇండ్లను అధికారంలోకి వచ్చాక లబ్ధిదారులకు కేటాయిస్తునే కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు డబుల్ బెడ్రూం ఇస్తున్నట్లుగా గొప్పగా వేదికపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ ఉన్న సమయంలోనే డబుల్ బెడ్రూంలు పూర్తి అయినప్పటికీ కరెంటు, నీటి సరఫరా, ఇతర కనీస వసతులు ఏర్పాటుకు ఎన్నికల కోడ్ ఆలస్యంతో నేడు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించి ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ పేదలకు ఇల్లు లేక జాగ ఇచ్చిందో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు నారాయణదాసు, మారుతి, పర్లపల్లి రవి, కల్వచర్ల కృష్ణవేణి, నీరటి శ్రీనివాస్, ఇరుగురాల శ్రావణ్, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, కిరణ్‌జీ, రామరాజు, ఆవునూరి వెంకటేశ్, బచ్చల రాములు, కొడి రాము, కుర్ర ఓదెలు, తోకల రమేశ్, పద్మ, అల్లం ఐలయ్య ఉన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

కమాన్‌పూర్, డిసెంబర్ 8 : వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంథని డివిజన్ వెలమ సంఘం గౌరవాధ్యక్షుడు ఇనగంటి మురళీమనోహర్‌రావు డిమాండ్ చేశారు. కమాన్‌పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెలమ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినేలా చేసిన వ్యాఖ్యలు చేయొద్దని డిమాండ్ చేశారు. లేకుంటే వెలమ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే షాద్‌నగర్ ఎమ్మెల్యే ఇంటిని ముట్టడి ప్రజాకోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మంథని, డిసెంబర్ 8 : మండలంలోని ఖమ్మంపల్లి మానేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాత్రి మంథనిలో సంజీవ్, ఆజయ్, స్వామి ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా తరలిస్తుండగా, పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లను మంథని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రశాంతంగా టీపీఎస్‌సీ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

రామగిరి, డిసెంబర్ 8 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్ష స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగి పరీక్షలో 140 మందికి గాను 39 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 140 మందికి 112 మంది హాజరు కాగా, 28 మంది గైర్హాజరయ్యారు. రామగిరి ఎంపీడీవో ఆధ్వర్యంలో పన్నూరు జీపీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది సేవలందించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

రామగిరి, డిసెంబర్ 8 : మండలంలోని రత్నాపూర్‌లో ఆదివారం విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత పడింది. గ్రామానికి చెందిన రైతు బాద్రపు శ్రీనివాస్‌కు చెందిన ఆవు గ్రామంలోని గొల్లవాడ ప్రాంతంలోని ఎస్ఎస్-99 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేతకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైంది. దాని విలువ రూ. 60 వేలు ఉంటుందని బాధిత రైతు శ్రీనివాస్ తెలిపారు. అధికారులు ఆదుకోవాలని కోరారు.

ఎరుకల సంఘం భలోపేతానికి కృషి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 8 : పెద్దపల్లి జిల్లా ఎరుకల సంఘం భలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎరుకల సంఘం నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎరుకల సంఘం సంక్షేమానికి నిరంతరం కృషి చేయనున్నట్లు అందుకు కులబాంధవులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సంఘం భలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకొచ్చి నిరుపేదలకు అందజేస్తామని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సదానందం, ఉపాధ్యక్షుడు లోకిని రాజయ్య, మానుపాటి అంజనేయులు, శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా అనిల్, సదయ్య, కోశాధికారిగా ఏ లక్ష్మీకాంతరావు ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షుడు కే తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పొత్కపల్లిలో కంటి వైద్య శిబిరం



ఓదెల: కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ దత్తాగౌడ్

ఓదెల, డిసెంబర్ 8 : పొత్కపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి సహకారంతో నేత్ర వైద్య నిపుణుడు పూదరి దత్తాగౌడ్, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 262 మందికి కంటి పరీక్షలు చేయగా, 57 మందికి ఆపరేషన్లు అవసరమున్నట్లు గుర్తించారు. వారందరికీ వారం రోజుల్లో చల్మెడ ఆనందరావు దవాఖానలో ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ రాజేశ్‌కుమార్, రెడ్డి రజినీకాంత్‌గౌడ్, కొమురయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బోల్తాపడ్డ ఎక్స్‌కవేటర్

ఓదెల, డిసెంబర్ 8 : గూడెంలోని రోడ్డుపై ఎక్స్‌కవేటర్ ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఆదివారం వ్యవసాయ బావుల్లోని పూడిక తీత పనులు ముగించుకొని లారీలో ఎక్కించే క్రమంలో బోల్తా పడింది. దీంతో పక్కన కరెంట్ తీగలపై పడింది. వెంటనే కరంట్ పోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ అజయ్‌కి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కాగా, కరంట్‌కు తీవ్ర నష్టం జరగడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందనీ, వెంటనే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఓదెల : గూడెంలో రోడ్డు పక